18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 6 అక్టోబర్ 2024 | పేజీలు 10

## చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడిగా మలయప్ప స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం ఉదయం మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై మురళీ కృష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళవాయిద్యాలు, కళాప్రదర్శనల నడుమ వాహనసేవ రమణీయంగా జరిగింది.



**చిన్నశేష వాహనం కుటుంబ శ్రేయస్సు...** చిన్నశేషుడిని వాసుకి(నాగలోకానికి రాజు)గా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయానుసారం భగవంతుడు శేషి, ప్రపంచం శేషభూతం. శేషవాహనం ఈ శేషిభావాన్ని సూచిస్తుంది. చిన్నశేష వాహనాన్ని సందర్శిస్తే భక్తులకు కుటుంబ శ్రేయస్సుతోపాటు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుందని ప్రశస్తి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈఓ శ్యామల రావు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతిఒక్కరూ పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. శనివారం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొండపై గోవింద నామస్మరణ తప్ప మరోమాట వినిపించ కూడదు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదని, ఏ విషయంలోనూ రాజీపడొద్దని సూచించారు. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటిలభ్యత ఉండేలా చూసుకోండి ముందస్తు ప్రణాళిక చాలా అవసర మన్నారు. అటవీ ప్రాంతాన్ని 72నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికతో పనిచేయాలన్నారు. బయో డైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై ఆరా తీశారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని సూచించారు. ఒక్క టీటీడీ లోనే కాకుండా అన్ని దేవా లయాల్లో భక్తుల అభిప్రా యాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెపుతున్నారు. ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగాలని, మరింత మెరుగుపడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని, అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాల న్నారు. తిరుమలలో విఐపీ సంస్కృతి తగ్గాలని, ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించ కూడదని, సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడేలా అలంకరణ ఉండాలని, ఆర్భాటం, అనవసర వ్యయం వద్దన్నారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, దేశ విదేశాల నుంచి వచ్చేవారిని గౌరవించుకోవాలని, దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదన్నారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలి. తిరుమల పేరు తలిస్తే. ఏడుకొండల వారి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలి. ఇదొక ప్రత్యేకమైన క్షేత్రం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి అని ముఖ్యమంత్రి సూచించారు. ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారి సేవ (స్వచ్ఛంద సేవను)మరింత బలోపేతం చేయాలి. తద్వారా భక్తులకు సేవకుల ద్వారా చక్కటి సేవలు అందించాలి. సమీక్షకు హాజరైన మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి, టీటీడీ ఈఓ, అదనపు ఈవో, వివిధ విభాగాల అధికారులు.

## హంసవాహనంపై సరస్వతి అలంకరణలో మలయప్ప



**తిరుమల, మేజర్‌న్యూస్:**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజు శనివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు హంస వాహనంపై వీణ ధరించి సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళా బృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

**హంస వాహనం...**
**బ్రహ్మపద ప్రాప్తి...**

హంస వాహనసేవలో మలయప్ప స్వామి వారు జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యాను సారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక. పాలను, నీళ్లను వేరుచేసే విచక్షణ దీని స్వభావం. ఇది ఆత్మానాత్మ వివేకానికి సూచిక. అందుకే ఉపనిషత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమ హంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభా వాన్ని తొలగించి జ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేం దుకే హంస వాహనాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె.శ్యామల రావు, అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వి.కోటను అభివృద్ధికి చిరునామాగా మారుస్తా: సర్పంచ్ పిఎన్ లక్ష్మి

- ✶ వి.కోట సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ
- ✶ విచారణలో కనపడని సర్పంచ్ తప్పిదం
- ✶ కడిగిన ముత్యంలా బయటపడ్డ సర్పంచ్
- ✶ మరింత బాధ్యత పెంచింది




**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట గ్రామపంచాయతీని అభివృద్ధికి చిరునామాగా మార్చే బాధ్యత తన భుజ స్కందాలపై ఉందని సర్పంచ్ పిఎన్.లక్ష్మి తెలిపారు. ఇటీవల వి.కోట పట్టణంలో ఇరువర్గాల ఘర్షణలో ఏర్పడింది. ఇరు వర్గాల మధ్య శాంతి నెలకొల్పేందుకు శాంతి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సర్పంచ్ గైరాజరయ్యారని జిల్లా కలెక్టర్ తాత్కాలికంగా చెక్‌పవర్ తొలగించారు. అనంతరం విచారణ చేపట్టారు. ఆ సందర్భంలో సర్పంచ్ తల్లి అనారోగ్య బారినపడి ఆసుపత్రిలో ఉండటం, మృతి చెందడం, అంత్యక్రియలు, ఇతర హిందూ సాంప్రదాయ క్రియల్లో పాల్గొనడంతో సమావేశానికి హాజరు కాలేదని గుర్తించారు. దీంతో తాత్కాలిక చెక్ పవర్ తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ చెక్‌పవర్‌ను పునరుద్ధరిస్తూ బాధ్యతలను సర్పంచ్ అప్పచెప్పుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన కాలం నుంచి వి.కోట గ్రామపంచాయతీ అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. ప్రధానంగా గ్రామాలు వీధుల్లో సిసి.రోడ్లు నిర్మాణం చేపట్టడం, శిథిలావస్థలో ఉన్న కేజీఎఫ్ బస్టాండ్, మధ్య బస్టాండ్ వద్ద ప్రభుత్వ స్థలంలో వాణిజ్య సముదాయాలు నిర్మించి అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన కూడల్లో గ్రామాల నడిబొడ్డులో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో పట్టపగలను తలపిస్తూ వెలుతురు వెదజల్లుతూ ప్రజలకు సౌకర్యవంతంగా మిగిలింది. పారిశుద్ధ్య పనులు సకాలంలో చేపట్టి మిగతా 2లో

## తిరుమలలో మాధవ నిలయం అన్నదాన కేంద్రంలో పెరుగన్నంలో జెర్రి

**తిరుమల, మేజర్‌న్యూస్:** వరంగల్‌కి చెందిన భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. మాధవ నిలయంలోని అన్నదాన సత్రంలోకి వెళ్లారు. తిరుమల మాధవ నిలయం అన్నదాన కేంద్రంలో భోజనం చేస్తున్న భక్తుని ఆకులో జెర్రి అన్నప్రసాదంలో జెర్రి కనపడంపై టీటీడీ యాజమాన్యాన్ని ప్రశ్నించిన భక్తులు. టిటిడి సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానం చెప్పడమే కాకుండా తమను వెళ్ళిపోమన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేశారు. శనివారం ఉదయమే భక్తలతో నడవడిక, అన్నదానంపై టీటీడీ అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.



**ఎమ్మెల్యే థామస్‌కు జేజేలు పలుకుతున్న అధికార, ప్రజానీకం**
వివరాలు 5లో

## భూకబ్జాకు పాల్పడిన పోలీసుపై చర్యలు తీసుకోవాలి

### మీడియా ముందు భూ బాధితులు ఆవేదన

**తిరుపతి (ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తాను పోలీసునని, ఎక్కడికి వెళ్ళి ఫిర్యాదు చేసినా ఏమి చెయ్యలేరని బెదిరించి పోలీసు అధికారి సాంబయ్య మా ఇంటిలో సామాన్లు బయటకు వేసి భూ కబ్జాకు పాల్పడ్డారని చిత్తూరు జిల్లా వడమాలపేట మండలం ఒబిఆర్ కండ్రిగకు చెందిన కె.చాణిక్య వర్మ తండ్రి కె.విజయ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడారు. 1983లో తిరుచానూరు గ్రామ లెక్క దాఖలా సర్వే నెంబర్ 260లో అశ్వత్థామ, మనోహర్ నాయుడు అనే వ్యక్తులు లే అవుట్ వేసిన దాంట్లో 50 అంకణాల 22వ పాట్లును 2012లో నాన్ రిజిష్టర్ద్ ద్వారా స్వాధీన శుద్ధ విక్రయ పత్రం రాసుకున్నామని, తర్వాత 2021లో లలిత కుమారి నుండి శుద్ధ డాక్యూమెంట్ ద్వారా రిజిష్టర్డ్ చేసుకున్నామ న్నారు. 2013లో తిరుచానూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించే సాంబయ్య అనే వ్యక్తి తప్పుడు డాక్యూమెంట్ ను సృష్టించుకొని మాకు చెందిన ప్లాటులో మేము బాడుగకు ఉంచిన వారి సామాన్లు బయటకు వేసి దౌర్జన్యంగా భూ కబ్జాకు పాల్పడ్డారన్నారు. అప్పటి నుంచి సాంబయ్యపై జిల్లా నుండి రాష్ట్ర పోలీసు ఉన్నతాదికారుల వరకు ఫిర్యాదులు చేసిన న్యాయం జరగలేదన్నారు. తప్పుడు డాక్యూమెంట్లు సృష్టించారని విచారణలో తెలినా అధికారులు సాంబయ్యపై చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## అన్న ప్రసాదంలో జెర్రీ పడిందన్న విషయం పూర్తిగా దుష్ప్రచారం

**తిరుమల, మేజర్‌న్యూస్:** మాధవ నిలయంలోని అన్నప్రసాదములో తాము తిన్న అన్నప్రసాదంలో జర్రి కనబడిందని ఒక భక్తుడు చేసిన ఆరోపణలు వాస్తవదూరం. తిరుమల శ్రీవారి దర్శనార్థం వేలాదిమంది భక్తులకు వడ్డించడానికి పెద్ద మొత్తంలో టిటిడి వారు అన్నప్రసాదాలను తయారుచేస్తారు. అంత వేడిలో ఏమాత్రం చెక్కుచెదరకుండా ఒక జెర్రీ ఉందని సదరు భక్తుడు పేర్కొనటం ఆశ్చర్యకరం. ఒకవేళ పెరుగు అన్నాన్ని కలపాలంటే కూడా ముందుగా వేడి చేసిన అన్నాన్ని బాగా కలియపెట్టి తరువాత పెరుగు కలుపుతారు. అటువంటప్పుడు ఏమాత్రం రూపు చెదరకుండా జర్రి ఉండటం అనేది ఇది పూర్తిగా కావాలని చేసిన చర్య మాత్రమే గా భావించాల్సి వస్తుంది. దయచేసి భక్తులు ఇటువంటి సత్యదూర వార్తలను నమ్మకూడదని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## సీఎం సహాయ నిధికి లోకేష్ నెల జీతం విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి అధికార ప్రతినిధి లోకేష్ బాబు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి తన నెల జీతం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పించి తిరుగు ప్రయాణంలో శనివారం మర్యాదపూర్వ కంగా కలిసి విరాళం చెక్కును అందజేశారు. వరదలతో నష్టపోయిన బాధితులకు తన వంతు సహాయంగా తన నేలజీతం విరాళంగా అందజేసినట్లు తెలిపారు. తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు.



## పుంగనూరుకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు రాక

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు పట్టణం ఉబేదుల్లా కాంపౌండకు చెందిన అజమతుల్లా కుమార్తె చిన్నారి ఆస్పియా మృతి పట్ల వారి కుటుంబీకులను పరామర్శించేందుకు రేపు ఉదయం10 గంటలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అబ్దుల్ షేక్ పుంగనూరు వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి తెలిపారు.

## 7 నుంచి కొత్త ప్యాకేజీ టూర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు-గుడిమల్లం కొత్త ప్యాకేజీ టూర్‌ను ఈనెల 7 నుంచి ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ డివిజినల్ మేనేజర్ ఎం.గిరిధర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, గుడిమల్లంలోని అత్యంత ప్రాచీన పరశురామేశ్వర స్వామి ఆలయం ప్రాంతాలకు శ్రీనివాసం, విష్ణు నివాసం నుంచి ప్రతిరోజూ ఉదయం 9గంటలకు బస్సు బయలుదేరుతుందని పేర్కొన్నారు. ఒకరికి టికెట్ ధర రూ.400 ఉంటుందన్నారు. కొత్త ప్యాకేజీ టూర్లను తిరుపతి, చిత్తూరు జిల్లా ప్రజలు, యాత్రికులు వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్‌నంబరు 9848007033 ను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా శాప్ చైర్మన్ రవి నాయుడుకు సన్మానం



**పలమనేరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి తెలుగు విద్యార్థి సమైక్య పలమనేరు నియోజకవర్గ అధ్యక్షులు మురళి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, మోహన్, రంజిత్, గణేష్, భార్గవ్, హర్ష పాల్గొన్నారు.

# వి.కోటను అభివృద్ధికి చిరునామాగా మారుస్తా: సర్పంచ్ పిఎన్ లక్ష్మి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలను అంటువ్యాధులు బారి నుంచి రక్షిస్తున్నారు. తాత్కాలిక చెక్ పవర్ తొలగింపు కాలంలో కూడా ఉదయం 9 గంటలకే గ్రామ పంచాయతీ కార్యాలయంలో హాజరవ్వడం, ప్రజా సమస్యలను ఆలకించి వెంటనే పరిష్కారం కోసం అధికారులను ఆదేశించేవారు. డెంగీ మరణాల వోటు చేసుకోవడంతో పట్టణంలోని వీధులన్నీ వర్షాలను తొలగిస్తూ పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశారు.రాత్రి సమయంలో పాంగింగ్ చేస్తూ దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు.ఎన్ లక్ష్మి సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన కాలం నుండి వి.కోట గ్రామపంచాయతీ అభివృద్ధికి చిరునామాగా మారింది అనటంలో సందేహం లేదు.గత పాలకులు గ్రామపంచాయతీ అభివృద్ధిని నిర్వీర్యం చేస్తే..ప్రస్తుత సర్పంచ్ అభివృద్ధిని ప్రజల ముంగిటికే తీసుకెళ్లారు.ప్రాథమిక అవసరాలను తీరుస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు.చెక్ పవర్ తిరిగి రావడంతో అభివృద్ధికి ఆటంకం లేకుండా విధులు వెచ్చిస్తూ ప్రజలందరికీ సేవ చేసేందుకు అనువుగా ఉంటుందని పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వి.కోట మండల ప్రజలు సైతం ఈ విషయమై సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.తనకు మరింత బాధ్యత పెరిగిందని ఇక ఉన్న తక్కువ కాలంలోనే వి.కోట గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పి.యన్ నాగరాజు, వార్డు మెంబర్లు,మరియు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం మల్రి మంద గ్రామపంచాయతీలో మాతా సేవాశ్రమంలో గురువారం నుంచి దేవి శరన్నవరాత్రులు, అమ్మవారి పంచమ వార్షికోత్సవములు ప్రారంభమయ్యాయి. శనివారం అన్నపూర్ణాదేవి అలంకారంలో అలంకరణ, అన్నపూర్ణాదేవి హోమము నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి స్వామి శివప్రయానందగిరి నేతృత్వంలో దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఎం దయాకర్ రెడ్డి, మనోహర్, నాగరాజు, జయ గోపాల్, రామమూర్తి, రాజా మారుతి ప్రసాద్, కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా వ్యవహరించారు. స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకములు, అలంకరణ, అర్చనాది పూజా కార్యక్రమాలు, హోమము, మహా నైవేద్యము, మంగళహారతి, పురాణ ప్రవచనములు, భజన కార్యక్రమాలు, నవదుర్గాదేవి పంచామృత అభిషేకములు, పూజ, నవ దుర్గాదేవి హోమము, నైవేద్యము, పంచ మంగళ హారతి, మంత్రపుష్పం, ఏకాంత సేవలతో పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## వరల్డ్ స్పేస్ వీక్ ర్యాలీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అక్టోబర్ 4 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా శనివారం సూళ్లూరుపేటలో స్పేస్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జూనియర్ కళాశాల ఆవరణం నుండి కాలనీ వరకు సాగిన స్పేస్ వాక్‌ను షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ప్రారంభించారు, విద్యార్థులు, ఇస్రో ఉద్యోగులు ఈ స్పేస్ వాక్ లో పాల్గొనడం జరిగింది,ఈ సందర్భముగా షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ ఈ ఏడాది వరల్డ్ స్పేస్ వీక్ సందర్భంగా స్పేస్ క్లయిమేట్ చేంజ్ అనే నినాదం పెట్టి ప్రజల్లో అవగాహనా తీసుకు రావడం కోసం ఈ స్పేస్ వాక్ని ర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేసారు, వాతావరణంలో వస్తున్నా మార్పులు గురించి పౌరులు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి అందరు తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో షార్ కంట్రోలర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు గుర్తింపుగా శ్రీధర్‌కు ఉత్తమ సేవా అవార్డు

**శ్రీరంగరాజపురం, మేజర్‌న్యూస్:** సమాజం మెరుగు కోసం వివిధ రంగాల్లో ప్రావీణ్యం సంపాదించడమే కాకుండా, పల్లెల్లో ప్రభుత్వ పథకాలను అందించి, ప్రజలు మెరుగైన స్థితిలో ఉండడానికి సీనియర్ సంఘమిత్రగా పని చేసిన కె. శ్రీధర్‌ను ఉత్తమ అవార్డు వరించింది. జిల్లా యూనియన్, రాష్ట్ర యూనియన్ నేతగా ఉంటూ,సంఘ మిత్రుల సమస్యలను ముందుండి పరిష్కరించడమే కాకుండా పల్లెల్లో ప్రభుత్వ పథకాల ద్వారా పరిశుభ్రత -స్వచ్ఛతకు తన వంతు కృషిచేసిన కె.శ్రీధర్ బాబును మనం సంస్థ మహాత్మా గాంధీ ఉత్తమ అవార్డును సినిమా హీరో నరేన్ తేజ్ దాస్, అపర్ణలు సత్కరించారు. ఈ అవార్డును శనివారం హైదరాబాద్‌లోని కాచిగూడ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ అవార్డు రావడంతో స్వంత గ్రామం నుంచే కాకుండా, మండల్, జిల్లా స్థాయి నుంచి అన్ని వర్గాల వారి నుంచి ప్రశంసలు, అభినందనలు వెల్లు ఏత్తు తున్నాయి.




# 14ఏళ్ల లోపు పిల్లలను పనులలో చేర్చుకుంటే చట్టరీత్యా నేరం

### సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పి. శ్రీనివాసరావు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** 14 ఏళ్లలోపు చిన్నపిల్లలను పనులలో చేర్చుకుంటే చెట్టరీత్య నేరమని పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జి పి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....హైకోర్టు ఆదేశాల మేరకు చిన్న పిల్లలను హోటళ్లు దుకాణాలు వెల్డింగ్ షాపులు ఇతర వాణిజ్య సముదాయాలలో పనులలో పెట్టుకోకూడదన్నారు. ఎవరైనా అలా కాదని చిన్న పిల్లలను పనులన పెట్టుకుంటే చట్టరీత్యా తగు చర్యలకు బాధ్యులవుతారన్నారు. న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా పట్టణంలోని ఎంబి టీ రోడ్డు ఆర్టీసీ డిపో మదనపల్లి రోడ్డు తదితర చోట్ల లేబర్ శాఖ అధికారులు ఏ ఎస్ డబ్ల్యూ అధికారులు. చైల్డ్ అండ్ వెల్ఫేర్ అధికారులు పోలీసు సిబ్బందితో కలిసి వాణిజ్య సముదాయాలలో హోటళ్లలో వెల్డింగ్ షాపులలో తనిఖీలను చేపట్టి అక్కడివారికి చిన్న పిల్లల ను పనులలో పెట్టుకోకూడదని వాటి గురించి పూర్తి అవగాహన కల్పించామన్నారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలే గాని ఇలా వెట్టి చాకిరి చేయకూడదని ఈ విషయాన్ని పిల్లల తల్లితండ్రులు గుర్తుంచుకోవాలని తెలిపారు.



## గోవిందరాజ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి సమీపంలో గల గోవిందరాజుల గుట్టలోని వెంకటేశ్వర స్వామి పాదం వద్ద పెరటాసి నెలలో మూడవ శనివారం కావడంతో పరిసర గ్రామాల స్థానిక ఉమ్మడిపార్టీల నాయకులు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా పూజా కార్యక్రమాలను ఎమ్మెల్యే నిర్వహించారు. అనంతరం కొండపై ఆలయ నిర్మాణం అభివృద్ధి కొరకు జివిటీటీ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ప్రభుత్వం తరుపున ఐదు లక్షల రూపాయలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని సిఆర్ కండ్రిగ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. మూడవ శనివారమును పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవర ఎద్దు కు పూజలు చేశారు.

## ఘనంగా శరన్నవరాత్రులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రులు పర్వదినాలను పురస్కరించుకుని కుప్పం కొత్తపేటలోని పెద్దపల్లి గంగమాంబ దేవాలయంలో ధర్మకర్త శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. నేటి నుండి విజయదశమి వరకు ఆలయంలో అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని రోజుకో అలంకరణతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శరన్నవరాత్రులు సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి దీవెనలు పొంది సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## వైష్ణవి దేవి అవతారంలో గ్రామ దేవత బంగారమ్మ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత బంగారం ఆలయం, డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయం, స్కందపుష్కర్ణి వద్ద వెలసిన రాజరాజేశ్వరి ఆలయం, డిఎం పురం పంచాయతీ పాత దేరాకండిగా గ్రామం వద్ద వెలిసిన నేనేరమ్మ ఆలయంలో, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద వైష్ణవిదేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించినారు. ఉభయ దాతలుగా విజయలక్ష్మి, నడింపల్లి పద్మావతి, భాస్కర్ రాజు, రిటైర్డ్ ఏఎస్ఐ సురేష్ బాబు రాజు, ఆర్టీవో ప్రసాద్ వర్మ, ఉపాధ్యాయ బృందం ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రసాద్, చంద్రశేఖర్ పిళ్ళై, మంజునాథ్ వర్మ, జగదీష్, ఆనంద్ బాలు స్వామి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చెంగాలమ్మ సేవలో అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారినీ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కుటుంబ సభ్యులు కలసి అమ్మవారినీ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్ల పరీక్ష తప్పనిసరి

### అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఓపికి వచ్చే వచ్చే వారిలో 10 శాతం మందికి గల్ల పరీక్ష తప్పనిసరిగా చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లు తప్పనిసరిగా ప్రతి వారం ఓపికి వచ్చేవారిలో పది శాతం మందికి గల్ల పరీక్ష చేసి రిపోర్టులు పంపాలని, గల్ల పరీక్షల నమోదు చాలా తక్కువగా ఉందని, కావున రెండు వారాలు మించి ఉన్న దగ్గు కేసులకు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గల్ల పరీక్షించి పాజిటివ్ వస్తే ఆరు నెలల పాటు మందులు, పౌష్టికాహారం ఉచితంగా ఇవ్వాలని, స్పర్శ లేని మచ్చలు అనుమానంగా ఉన్న కేసులను వైద్యాధికారి దగ్గర నిర్ధారణ చేయించి ఉచిత మందులు పంపిణీ చేయాలి. ప్రతి గురువారం అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, అనంతరం ఎపిడి మియాలజిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ ఐహెచ్ఐపి నందు తప్పనిసరిగా ప్రతిరోజు ఎల్ ఫారం రిపోర్ట్ చేయాలని, తదనంతరం జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారణకై ప్రతి పీహెచ్సీలో యాక్టివ్, పాసివ్‌స్లైడ్స్ వారి టార్గెట్ ప్రకారం తప్పనిసరి పూర్తిచేయాలన్నారు. అలాగే ల్యాబ్ పరీక్షలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, ఏఎన్ఎమ్స్ అందరికీ ఆర్డిటి కిడ్స్ ఇచ్చి అనుమానిత కేసులను పరీక్ష చేసి అవసరమైతే పిహెచ్‌సి రిఫర్ చేయాలన్నారు. అలాగే డెంగ్యూ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, డ్రమ్ములలో నీరు పట్టుకొని మూత లేకుండా ఉంటే దోమల గుడ్లు పెట్టి లార్వా దోమగా తయారై మనుషులను కుట్టడంతో డెంగ్యూ వచ్చే ప్రమాదం ఉంది. కావున వారంలో ఒకరోజు తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చేపట్టాలని, అపరిశుభ్రతతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని, ఇండ్ల పరిసరాలలో నీరు నిలవలేకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని తెలుపాలన్నారు. ఫ్రైడే డ్రైడే తప్పక పాటించాలన్నారు. దోమతెరలు వాడాలని, పచ్చి వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. కాచి వడగట్టిన నీరుతాగాలని, ఎవరికైనా జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు లేదా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ నందు లేదా దగ్గరలో ఆరోగ్య కేంద్రం నందు రక్త పరీక్షలు చేయించుకోనీ తగిన చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ రామచంద్ర రెడ్డి, జిల్లా నలుమూలల నుంచి ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## 2030 నాటికీ టీబి లేప్రోసిని అంతం చేద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2030 సంవత్సరం నాటికీ టిబి లేప్రోసిని సమిష్టిగా అంతం చేద్దాం అని చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి తెలిపారు. ఇందులో భాగంగా చిత్తూరు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి ఆదేశాల మేరకు జిల్లా టి.బీ లెప్రోసి అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో రెండవరోజు లెప్రోసి, టిబి డిస్ట్రిక్ట్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని మిగిలిన వైద్యాధికారులకు ఒక రోజు శిక్షణతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా టిబి, లేప్రోసి 2030 నాటికి పూర్తిగా అంతం చేయడం మనందరి పంతం" లక్ష్యంతో టి.బీ లెప్రోసికి మనం చేసే సేవలను ఏ విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు యాప్ నందు అప్లోడ్ చేయాలనేది, విసదీకరంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ తీసుకున్న డాక్టర్‌లు పి.హెచ్.సిలోని ఎయెన్ ఏం, ఆశా లకు టి.బి లెప్రసీ పైన పూర్తి అవగాహన కల్పించి ఆప్ నందు అప్డేట్ చేయించాలని తెలిపారు. టి.బీ. లేప్రోసి నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంతోష్, లేప్రసి టీబీ నందు పనిచేసే స్టాఫ్, జిల్లా లోని వైద్యాధికారులు పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో పెరటాసి నెల మూడవ శనివారం కావడంతో ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం ఆలయం వద్ద గుండ్రాతి సువర్ణ, నాగేంద్ర ప్రసాద్, వారి కుటుంబ సభ్యులు నిర్వహించినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్‌కు అంతరాయం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శాంతిపురం 33/11 కెవి సబ్ స్టేషన్ గ్రామాలకు నందు విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం ఆదివారం ఉదయం 09:00 నుండి 02 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డివిజనల్ ఇంజనీర్ హిమ్మత్ సాగర్, ఏడి శివశంకర్ తెలిపారు. వినియోగదారులు అందరూ ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

# లడ్డూపై అనర్థాలు తొలగాలంటే సుప్రీం కోర్ట్ జోక్యం కీలకం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పవిత్రమైన తిరుమల లడ్డూపై వచ్చిన ఆరోపణలు తేలాలంటే, ప్రజల అనర్థాలు తొలగాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్ట్ జోక్యం చాలా కీలకమైనదని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ అభిప్రాయం వ్యక్తం చేసింది. అందులో భాగంగా శనివారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు పార్థసారధి అధ్యక్షతన ఈ విషయంపై సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకులు డి.వి. మునిరత్నం, మణి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ ప్రకటన చేయడం భారతదేశాన్నే కాకుండా ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రజలను కలిచివేసిందని పేర్కొన్నారు. చేసిన ప్రసంగంపై ప్రజలు సమన్వయం పాటించడంతో సమస్య జటిలం కాలేదని లేకపోయి ఉంటే ఇరు పార్టీలు ఒకరిపై ఒకరు చేసుకున్న ఆరోపణలు వలన రాగద్వేషాలతో అల్లర్లు చెల రేగేవని అభిప్రాయ పడ్డారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని సుప్రీం కోర్ట్ సిట్ బృందాన్ని ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ విషయమన్నారు.

గుర్రం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ విషయం రాజకీయ అంశంగా మారకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలకు సంబంధించినదిగా భావించి సిట్ విచారణలో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా జరిగేందుకు స్వతంత్రదర్యాప్తు బృందం సుప్రీం కోర్ట్ పర్యవేక్షణలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివన్న, శ్యామలమ్మ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



**NOTICE**

**The securities of the Company HIMADRI SPECIALITY CHEMICALS LIMITED** belonging to **CHALLUR AMAR** was lost and any person who has found the below mentioned share certificate please submit it in 1 town police station Chittoor - 517001.

**Name of Holder:** CHALLUR AMAR, Share Certificate No: 0023004, FOLIO: A004868, Face value: 1, No. of Securities: 100, Distinctive numbers from 004183501 to 004183600. CHITTOOR 30/09/2024 - Challur Kannaiah Amarnath.

# సారెను తెచ్చి.. స్వామికి సమర్పించి..

**అపారమైన భక్తితో తరలి వస్తున్న పల్లె ప్రజలు**

**గ్రామ శివార్లలో ఎదురేగి స్వాగతం పలుకుతున్న చెవిరెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** "నుదుటున తిరునామం పెట్టుకుని.. గుండెల నిండా అపారమైన భక్తిని నింపుకుని.. తమశక్తి కొద్దీ పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, ఆకులు, వక్కలు, కొబ్బరికాయలు, వస్త్రాలు వంటి పూజా సామాగ్రిని చేత బట్టుకుని.. భక్తి శ్రద్ధలతో సారెను తలపై పెట్టుకుని గోవిందా.. గోవిందా.. అంటూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చెంతకు తెచ్చి.. స్వామికి సమర్పించే బృహత్తర కార్యక్రమాన్ని అనాదిగా కొనసాగిస్తున్నారు చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు." గత 17ఏళ్లుగా తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను తిరుమల తరహాలో నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. ఆ ఉత్సవాల్లో చంద్రగిరి నియోజకవర్గం నుంచి పల్లె ప్రజలు తమ సొంత ఖర్చులతో సారెను తీసుకువచ్చి స్వామికి అర్పించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. ప్రజల్లో భక్తి భావాన్ని పెంచడం, పిల్లల్లో భగవంతునిపై ఆసక్తిని కలిగించడానికి శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సరికొత్త సాంప్రదాయాన్ని తీసుకువచ్చారు. బ్రహ్మోత్సవాలల్లో ప్రతి ఒక్క వాహనానికి పది పంచాయతీల నుంచి సారెను తీసుకువచ్చేందుకు అవకాశం కల్పించారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, తిరుపతి రూరల్, రామచంద్రాపురం, తిరుపతి అర్బన్ మండలాల పరిధిలోని శ్రీవారి భక్తులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభం నుంచి ఉదయం, రాత్రి వేళల్లో తిరిగే వాహన సేవలకు ముందు సారెను సమర్పించేలా చర్యలు తీసుకున్నారు. ఏ రోజు ఏ వాహనానికి ఎవరు సారెను తీసుకురావాలో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ఆయా పంచాయతీల వారికి సమాచారం చేరవేయడం వల్ల సదరు పంచాయతీల నుంచి పెద్ద ఎత్తున భక్తులు సారె తీసుకుని తుమ్మలగుంటకు చేరుకుంటారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారికి సారెను తెచ్చిన వారికి ఆలయం తరపున చెవిరెడ్డి గ్రామ శివార్లకు ఎదురేగి స్వాగతం పలుకుతారు. భజన బృందాలు, కళాకారులు, మంగళ వాయిద్యాలు నడుమ సారెను తీసుకువచ్చిన భక్తులను ఆలయం వద్దకు తీసుకువెళ్లి స్వామి దర్శనం చేయించిన తరువాత తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. తిరుమలలో ఎలాగో స్వామి వారికి సారెను సమర్పించలేమన్న ఆలోచనతో వందలాది మంది భక్తులు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరునికి సారె సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు.



# కేంద్రమంత్రికి కోలా ఆనంద్ స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం భాజపా కార్యకర్తలు నాయకులతో కలసి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకి శనివారం శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కూడలి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి నెల్లూరు నుంచి తిరుపతికి వెళుతూ మార్గ మధ్యలో ఏపీ సీడ్స్ కూడలిలో సాయంత్రం 6.00 గంటలకు వస్తున్నారని సమాచారం అందినవెంటనే కోలా ఆనంద్ తన కార్యకర్తలతో కలసి మంత్రికీ ఘనంగా స్వాగతించి, శ్రీకాళహస్తీశ్వరా స్వామీ దేవస్థాన తీర్థప్రసాదాలు ఇచ్చి శేష వస్త్రంతో సన్మానించారు. భాజపా కార్యకర్తలు గజమాల, పట్టు వస్త్రాలతో మంత్రిని సత్కరించారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ భూపతి రాజు శ్రీనివాస వర్మ ఆంధ్రప్రదేశ్ నరసాపురం లోకసభ నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యుని స్థాయి వరకు అంచెలంచెలుగా పార్టీలో ఎదిగి భాజపా నుంచి ఎన్నికయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిశ్రమలు స్థాపించి అసెంబ్లీ అభివృద్ధికీ తోడ్పాటు అందించాలని భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ గారినీ కోలా ఆనంద్ కోరారు. తదుపరి మంత్రితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కోలా ఆనంద్ లు కలసి మంత్రి వెంట వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కోలా గోవర్ధన్, రాష్ట్ర సభ్యులు కండ్రిగ ఉమ, రామ్ ఉమ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, ఏపీ సీడ్స్ యూనియన్ నాయకులు పరుకూరు మునెయ్య, నంబాకు ఈశ్వర్ రెడ్డి, జీవి అమర్నాథ్, జ్ఞానగారి పోలయ్య, పుణ్యం డిల్లీ కుమార్, రామకృష్ణా రెడ్డి, తానికొండ్లా భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, ఆర్. హరీష్ రెడ్డి, హుకుం సింగ్, సూర బిందు కుమార్, సిద్దు, నాని, గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# శాకాంబరీ దేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ రెండవ రోజు శాకాంబరీ అలంకరణ దర్శనమిచ్చారు. ప్రజలకు కష్టం వస్తే అమ్మవారు చూస్తూ కూర్చోదు.. ఏదో ఒక రూపంలో తన చేయి అందించి ఆ కష్టం నుంచి బయటకు లాగుతుంది. ఒకసారి లోకంలో పాపాలు పెరిగిపోయి వర్షాలు పడలేదట. దీంతో విపరీతమైన కరువు వచ్చిందట. వర్షాలు లేకపోవడంతో పంటలు లేవు సరికదా గడ్డి గింజ కూడా మొలిచే పరిస్థితి లేదట. ప్రాణులన్నీ ఆకలి దప్పులకు అల్లాడిపోతున్నాయట. ఆ తరుణంలో అమ్మవారు బిడ్డల కష్టాన్ని చూడలేక శాకంబరీ దేవిగా అవతారం ఎత్తిందట. ప్రాణులన్నింటికీ కావల్సిన ధాన్యాలు, కూరగాయలు సమస్తం తానే సృష్టించిందట. అందుకే ఆ తల్లికి కృతజ్ఞతగా శాకాంబరీ అవతారంలో పూజించుకుంటూ ఉంటాం అమ్మవారితో సహా ఆలయమంతా పండ్లు, పూలు, కూరగాయలతో అలంకరిస్తారు. ఆ తరువాత వాటిన్నంటినీ ప్రసాదముగా భక్తులకు అందచేస్తూ ఉంటారు. అమ్మవారు ఇచ్చిన దానిని తిరిగి అమ్మవారికే సమర్పించడం దీని ఉద్దేశమట. అమ్మవారికి అలా సమర్పిస్తే తమ ఆహారానికి లోటుండదని భావిస్తూ ఉంటారు. అందుకే ప్రతి ఏటా దసరా మహోత్సవాలలో రెండవ రోజు శాకాంబరీ అలంకరణ జరగడం విశేషం. ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు అత్యంత వైభవముగా జరుగుచున్న దసరా మహోత్సవము 2024 సందర్భంగా రెండవ రోజు అనగా 05-10-2024 వ తేదీన అమ్మవారు శ్రీ శాకాంబరి దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చినారు. శ్రీలక్ష్మి శ్రీనివాసులు, కూరగాయల దాత, కలికిరి వారు, పద్మావతి రెడ్డి ప్రకాష్, మాజీ యం.పి.పి చౌడేపల్లి వారు, జ్యోతమ్మ తిరుపతి వారు, తిరుమల భాస్కర్, మదనపల్లి వారు, గీతాదేవి లాబురామ్, పుంగనూరు వారు, మంజునాధ రామచంద్ర రెడ్డి, బెంగళూరు వారు, హిమాంబి,మహమ్మద్ వల్లి, రాయచూర్ వారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు, కార్యనిర్వహణాధికారి జే.ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.





# శివయ్య సేవలో తెలంగాణ డీజీపీ జితేందర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు తెలంగాణ రాష్టం డిజిపి జితేంద్రర్ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి ఎఇఓ లోకేష్ రెడ్డి సూపర్డెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# చెంబేడులో వైభవంగా కుంబాభిషేక వేడుకలు

**గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**సీతారామల ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట చేసిన ప్రధాన అర్చకులు**

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న టీడీపీ ఇంచార్జి నెలవల**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెంబేడు గ్రామం నందు నూతనంగ నిర్మించిన సీతారాముల ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కుంబాభిషేక మహోత్సవ వేడుకలు గత నాలుగు రోజుల నుండి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాల అలంకరణలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు వి.రాజా వైదీస్వరన్ శర్మ ఆధ్వర్యంలో సీత సమేత రామ లక్ష్మణ హనుమంతుల వారి నూతన విగ్రహాలను ప్రతిష్ట చేశారు. చివరి రోజు శనివారం ప్రతిష్ట చేసిన విగ్రహాలకు అష్టబంధనము, నేత్రోన్మిలనం, ప్రతిష్ట హోమం, రక్షా హోమం, శాంతి హోమం, తాత్వార్చన, తత్వహోమం, స్పర్శహుతి, మహాపూర్ణహుతి, మహా కుంబాభిషేకం, అలంకారం, ప్రాణ ప్రతిష్ట, అర్చన వంటి పలు రాకములైన పూజ కార్యక్రమాలు వేద పండితులు వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించి నూతన విగ్రహాలను ప్రతిష్ట చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యంకు చెంబేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి ఆలయంలోకి స్వాగతించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నియోజకవర్గ బాధ్యలు నెలవల సుబ్రహ్మణ్యం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ త్రేతా యుగంలో మానవ అవతారం ఎత్తిన శ్రీరామ చంద్రుని ఆలయం ఎంతో మంది దాతల సహాయార్థంతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్మించడం సంతోషమన్నారు. గ్రామంలో ఎన్ని కులాలు ఎన్ని మతాలు ఉన్న దేవుని దగ్గర అందరూ సమానంగా ఉండి ఆలయంలో గ్రామమంతా కలిసి కట్టుగా పూజలు నిర్వహించడం ఇది హిందూ సంప్రదాయాన్ని హైందవ సంస్కృతిని కాపాడేందుకు మూలకారణమన్నారు. శ్రీరామచంద్రుడు ఏకపత్ని వ్రతుడని, తండ్రి మాటలు శిరసా వహించి అడవులకు వెళ్లడం తల్లిదండ్రుల పట్ల ఎలా నడుచుకోవాలని భారతదేశానికీ హిందూ సంప్రదాయానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి శ్రీరామచంద్రుడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళికృష్ణా రెడ్డి, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, నాయకులు మల్లి రెడ్డి, మస్తాన్ రెడ్డి, దామెర ప్రసాద్ నాయుడు, చైతన్య కృష్ణా రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, లోకేష్ నాయుడు, రాకేష్ రెడ్డి, యుగంధర్, నాగార్జున, ముసిలిపేటి బాలాజీ, పాలచురు నరేంద్రయాదవ్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే థామస్‌కు జేజేలు పలుకుతున్న అధికార, ప్రజానీకం

**అవినీతి నిర్మూలన దిశగా చర్యలు**

**అభివృద్ధే ధ్యేయంగా అడుగులు**

**ఎమ్మెల్యే సూచనతో ఉద్యోగుల్లో గుబులు, నేతల్లో వణుకు**



**శ్రీరంగరాజపురం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అధికారపక్ష నేతల్లోనే కాక.. అటు ఉద్యోగుల్లో కూడా భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి.. దీనంతటికీ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ ముక్కు సూటిగా మాట్లాడడం.వి నేతలతో, నాయకులతో గాని ఎమ్మెల్యే రాజీ పడడం లేదు అదే ప్రస్తుతం ఎమ్మెల్యే కు మంచి పేరు తెచ్చి పెడుతూందని నియోజకవర్గం వ్యాప్తంగా చర్చలు జరుగుతోంది. ఇప్పుడు ఈ పేరు వింటే నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ నేతల్లోనే కాకా.. ప్రతి పక్ష పార్టీ నేతలతో పాటు, చిన్న స్థాయి ఉద్యోగులు నుంచి పెద్ద స్థాయి అధికారుల వరకు, భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కారణం ఏమిటంటే ఎమ్మెల్యే పలు విషయాలు సూటిగామాట్లాడడం, సూటిగా హెచ్చరికల చేయడం పలు మార్పులకు తిల్లోకం వచ్చినట్లు ఉందని అన్నివర్గాల నుంచి మన్ననలు చోటుకుందని తెలుపుతున్నారు.

**అవినీతి అంతం కావాలంటే మొట్టమొదటిగా ఉద్యోగుల్లో మార్పు అవసరం....**

నియోజకవర్గం వ్యాప్తంగా హెచ్చరికల ద్వారా,బహిరంగ సమావేశాల ద్వారా ఉద్యోగులకు పలు హెచ్చరికలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాలు రావడం బాధ్యత కలిగిన ఓ వరం అన్నారు. దాంతో మనం జీవణం కొనసాగించుకుంటూ, సమాజానికి ఒక పావు ఒంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ద్వారా పొందుతున్న జీతానికి కట్టుబడి పని చేయటం ఉద్యోగుల కర్తవ్యం అని అంటున్నారు. ప్రస్తుతం సచివాలయ ఉద్యోగుల నుంచి మండల ఉన్నతాధికారుల వరకు.. లంచాల్లో తో పాటు, పర్సంటేజీలకు అలవాటు పడిపోయారని దీనికి ఉపాధి ఉద్యోగం సిబ్బంది పనితీరే ఒక ఉదాహరణ గా తీసుకోవచ్చు అని పలు సభలో మాట్లాడారు.తీరు మార్చుకోకపోతే మీ అంతటికి మీరే నియోజకవర్గం వదిలి వెళ్లిపోవాలని పలు సభలోఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ వస్తున్నారు.

**ఉద్యోగులు జీతాలు తీసుకుంటారు కదా పర్సంటేజ్ ఎందుకు..?**

పర్సంటేజీలు మాటను నాణ్యమైన పని అందడంమే కాకుండా, అభివృద్ధి కుంటుపడుతుందని.. దీనంతటికీ ఉద్యోగులే.. భాధ్యతలుగా మిగిలిపోతారన్నారు. ఇటీవల ఉద్యోగస్తుల బదిలీల్లో నేతలు జోక్యం సబబు కాదన్నారు. పోయేవారు పోతారు, వచ్చే వారు వస్తారు. అంత మాత్రాన నేతలు దండలు వేయడం ఎందుకని నిలదీస్తున్నారు. దీనివల్ల అధికారులు కఠిన నిర్ణయం తీసుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిధుల నుంచి అభివృద్ధి పనులు చేయాలంటే, ఎస్టిమేషన్ దగ్గర నుంచి పర్సంటేజ్లు ఇవ్వడం.. దానిని అధికారులు పుచ్చుకోవడం నేడు నియోజకవర్గంలో పరిపాటయిందన్నారు. ఇలాంటి వాటిని అధికారులు మానుకుని మార్పు కనబరిస్తే... నేతల్లోనే కాకుండా ప్రజాప్రతినిధుల్లో కూడా మార్పుతెద్దమన్నారు. పనులు నాణ్యత కూడా మెరుగు పడుతుందన్నారు.

**నేను పర్సంటేజ్ ఎమ్మెల్యే కాను...**

నేను అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేగా వచ్చాను కాబట్టే, ప్రజలు ఈ అవకాశాన్ని నాకు కల్పించారు. అవకాశం ప్రజలిచ్చారని ప్రభుత్వ నిధులను ఎక్కడికి అక్కడే దుర్వినియోగం చేస్తూ.. నిధులను కూడ బెట్టడం కోసం రాలేదు.. నాకు దేవుడిచ్చిన వృత్తి ఉంది.. ఆ వృత్తితో కోట్లాది డబ్బులు నాకు వస్తుంది... నాకు డబ్బులు అవసరం లేదు.. అభివృద్ధే నా ఆకాంక్ష అంటూ ప్రతి సభలో ఎమ్మెల్యే ప్రసంగాలిస్తున్నారు. ఎమ్మెల్యే ప్రసంగాలను నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రస్తుత నూరు రోజుపాలనలో వంటబట్టించుకున్నట్లు మార్పు సంకేతాలు ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ప్రజలు థామస్ కు జేజేలు పలకడం గమనార్హం. ఇది పేద, అణగారిన వర్గాలకు మంచి సంకేతంగా ఉపయోగపడుతుందని ప్రజల ఆకాంక్షిస్తున్నారు. రానున్న కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా పారిశ్రామిక హబ్‌గా తయారు చేస్తానని ఎమ్మెల్యే చెప్పటం ద్వారా నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే ఆకాంక్షను.. ఆదేశాన్ని, ఆశాన్ని పేద, మధ్య తరగతి ప్రజలు అర్థం చేసుకుని,ఎమ్మెల్యే వంద రోజులు పాలనపై ప్రజల నుంచే కాకుండా ఉద్యోగస్తులతో పాటు అధికారుల్లో, స్వపక్షం, విపక్ష నేతల్లో అభినందనల దగ్గర నుంచి ఎమ్మెల్యే థామస్‌కు జేజేలు అంటూ నియోజకవర్గంలో వినబడటం విశేషం.

## బ్రహ్మోత్సవాల బందోబస్తుపై

# పోలీసు అధికారులతో ఎస్పీ సమీక్ష




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్సవాల బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులతో అనంతపురం రేంజ్ డీఐజీ షెమూసి బాజ్ పాయ్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఈరోజు స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో ఎలాంటి చిన్న ఘటన జరగకుండా విజయవంతం చేసిన పోలీసులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ఈనెల 8వ తేదీన జరగనున్న శ్రీవారి గరుడసేవను విజయవంతం చేసి, భక్తులకు ఉత్తమమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో కూడా వారికి కేటాయించిన పాయింట్లు వదిలి వెళ్లకూడదు. ప్రతి ఒక్కరూ వి.హెచ్.ఎఫ్ సెట్‌ను వింటూ, సూచనలు పాటించి సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. సెక్టార్ల వారీగా పోలీసు అధికారుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, లోటుపాట్లు ఏమైనా ఉంటే, సరి చేసుకుంటూ పనిచేసి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. మాడవీధులలో విధులు నిర్వర్తించేవారు తప్పనిసరిగా సంబంధిత నిబంధనలను పాటించాలి. విధినిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్ పోలీసులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు పరిపాలన, రవి మనోహరాచారి శాంతి భద్రతలు, రామకృష్ణ తిరుమల, శ్రీమతి సౌజన్య పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జ్, తిరుమల డిఎస్పీ విజయ శేఖర్, బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్న డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణోత్సవం

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**వేదమంత్రాలతో మారుమోగిన బేటరాయ స్వామి కొండ**

**ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,**

**చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, టీడీపీ శ్రేణులు**

**కుప్పం, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వరుడి కల్యాణ మహోత్సవం శనివారం కుప్పం భేటరాయ స్వామీ కొండపై అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేక అలంకరణతో ఏర్పాటుచేసిన కల్యాణమండపంలో తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కొనసాగిన ఈ కల్యాణాన్ని చూడటానికి కుప్పం పట్టణ చుట్టు పక్కల గ్రామాల నుంచి సైతం వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. కుప్పం మండలం బెటరాయ స్వామీ కొండ వద్ద శనివారం చేపట్టిన శ్రీనివాస కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందు



కు భక్తులు వచ్చారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు, తిరుమల ప్రత్యేక లడ్డు ఇచ్చి పంపారు.

**వైభవంగా స్వామి వారి కళ్యాణం...** ఏటా భేటరాయ స్వామి కొండ వద్ద నిర్వహించే శ్రీనివాస కళ్యాణోత్సవం శనివారం వైభవంగా టీటీడీ పండితుల మధ్య జరిగింది.ఉదయం పది గంటలకే ఏర్పాటుచేసిన ప్రత్యేక చలువ పందిల్ల మధ్య కళ్యాణోత్సవం చేపట్టారు. అప్పటికే వేదిక వద్దకు చేరుకున్న దంపతుల మధ్య చలువ పందిళ్ళు నిండిపోయాయి.ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పండితులు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు గోవిందా.. గోవిందా.. అంటూ భక్తిలో మునిగిపోయారు. ఈ కళ్యాణోత్సవం అనంతరం దంపతులకు పసుపు కుంకుమ తీర్థ ప్రసాదంలో పంచిపెట్టారు.

**వేలాదిగ తరలివచ్చిన భక్తులు...** కుప్పం మూడు రాష్ట్రాల కూడలి కావడం అందులో వెంకటేశ్వర స్వామి ఆలయం కావడంతో శ్రీనివాస కళ్యాణోత్సవంకు మూడు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకున్నారు.వీరికి



అనుకూలంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను సైతం నడిపింది.దీంతో వాన జల్లులను సైతం పట్టించుకోని భక్తులు వేలాదిగ వచ్చి స్వామి వారి కళ్యాణాన్ని దర్శించారు.

**ఉత్సాహంగా టిడిపి శ్రేణులు...** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గం కావడంతో టీటీడీ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీనివాస కళ్యాణోత్సవానికి టిడిపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అంత తామై కళ్యాణోత్సవాన్ని నడిపించారు. అక్కడక్కడ భక్తుల మధ్య నిలబడి వారికి సలహాలు సూచనలు చేస్తూ సేవను అందించారు.ఆలయానికి వచ్చినప్పుడు నుంచి, వెళ్లేంతవరకు అడుగడుగునా టిడిపి శ్రేణులు నిలబడి భక్తులకు వెన్నుదన్నుగా నిలిచారు.

**వేదమంత్రాలతో మారుమోగిన బెట్రాయ స్వామి కొండ**

శనివారం బీట్రాయ స్వామి కొండపై స్వామివారి కల్యాణోత్సవం చేపట్టడంతో వేదమంత్రాలు నడుమ కొండ మారు మోగింది. గోవిందా.. గోవిందా అంటూ పండితులు స్మరించిన ప్రతిసారి భక్తులు గోవిందా.. గోవిందా అంటూ పులకరించి పోయారు. స్వామివారికి అమ్మవార్లకు నక్షత్రహారతి, మంగళహారతితో కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, వైద్యం శాంతారామ్, రాజ్ కుమార్, డాక్టర్ సురేష్ బాబు, వెంకటరమణ బాబు, ప్రేమ్ కుమార్, చెక్కునత్తం మణి, జెకె సంతోష్,కౌన్సిలర్లు సురేష్ కుమార్, దాము, సోమ శేఖర్, ఉమాపతి నాయుడు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గంగమ్మ ఆలయ ఈఓకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ ఆలయ నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన జయకుమార్‌ను రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు శనివారం ఘనంగా సత్కరించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవలిగా విరాజిల్లుతున్న గంగమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి అమ్మవారి ప్రాసస్త్యాన్ని దేశ వ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. గతంలో



ఆలయ ఈఓగా పని చేసిన జయకుమార్ తిరిగి బదిలీపై రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కే ఎన్ రాజా టీచర్ తిరుమలయ్య, పొన్నాల జేజిరెడ్డి, సురేష్ స్వామి, సుబ్రహ్మణ్యం రెడ్డి, కేశువుల రెడ్డి, కళ్యాణి పాల్గొన్నారు.

## శ్రీపాలేఖర్ రైతు సంఘం ఏర్పాటు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం, బట్టందొడ్డి గ్రామ పంచాయతీ




శ్రీరామపురం గ్రామంలో శనివారం నాబార్డ్, ఏపిమాస్ సహాయంతో శ్రీ పాలేఖర్ రైతు సంఘం ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం ఏర్పాటు చేశారు. రైతులను ఒక సంఘంగా ఏర్పాటు చేసి సంఘంలో చేరిన రైతులకు మెంబరషిప్ రుసుం రూ.1100లు ద్వారా సభ్యులుగా చేర్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందచేస్తున్న సబ్సిడీలను రైతులకు అందించడంతో పాటు రైతంగాణ్ణి ప్రకృతి వ్యవసాయం వైపు మల్లించడం ప్రథమ కర్తవ్యం. ఈప్రాంతరైతులు ఉత్పత్తి చేసిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించి, మార్కెటింగ్ చేయించడమే ముఖ్యం ఉద్దేశం. వీటి వలన రైతంగం దళారీ వ్యవస్థ నుండి నష్ట పోకుండా ఉంటుంది. రైతంగం ఆర్థికంగా బలపపడడానికి తొడ్పాటు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఏపిమాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయక రెడ్డి, క్రాప్ హుస్బేంండ్రి స్పెషలిస్ట్ దేవకీ, ఎఫ్ పిఓ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీఈఓ మిట్టపల్లి శ్రీరాములు, నగరత్న, నాగరాజు మిట్టపల్లి, ప్రవీణ, భానుప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్, మోహన్ రెడ్డి, రవి శేఖర్, కృష్ణా రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## అస్వీయ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి, ఎంపీలు పరామర్శ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** చిన్నారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిధున్ రెడ్డి పరామర్శించారు మాజీ మంత్రి మాట్లాడుతూ పుంగనూరులో ఇలాంటి ఘటనలు ఇంతవరకు జరగలేదన్నారు. ఇంటి ముందు ఆడుకుంటున్న రెండవ తరగతి చదువుతున్న చిన్నారి కిడ్నాప్ చేసి హత్య చేస్తే ఇంతవరకు పట్టుకోకపోవడం



పోలీసులు అసమర్థత కునిదర్శనం అన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ ఫైల్స్ దగ్ధం ఘటనలో డిసిపి, సిఐడి అధికారులకు ప్రత్యేక హెలికాప్టర్ ఇచ్చి పంపారని ఈ కేసులో జాప్యం ఎందుకు చేస్తున్నారన్నారు.

## భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారికి అత్యంత ప్రీతికరమైన పెరటాసి మాసం



మూడవ శనివారం సరోజినీ దేవి రోడ్డులోని సీతారామాంజనేయ స్వామి ఆలయం వద్ద తిరుమల కు నడిచి వెళ్లే భక్తులకు ఆలయ నిర్వహకులు ఆర్.ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే.యల్.వర్మ, పంచా యతీరాజ్ డి.ఇ మురళి, రాధాకృష్ణ వర్మ, రాజా నరేన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లీలామనోహర్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఆర్ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలతో హిందువులకు పవిత్రమైన అన్ని పర్వదినలలో, శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి అన్న ప్రసాదాలు వితరణ చేస్తున్నామన్నారు. ముఖ్య అతిథి కే.ఎల్.వర్మ మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, పవన్, విష్ణు, మురళి, సత్యనారాయణ, ఆనంద్, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

## జీడీ నెల్లూరు నియోజకవర్గం వ్యాప్తంగా వర్షం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వర్షం పడినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రి నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు పడినట్లు తెలిపారు. గంగాధర్ నెల్లూరులో 56మిల్లీమీటర్లు, వెదురుకుప్పంలో 40.6 మిల్లీమీటర్లు, పెనుమూరు 25.4 మిల్లీమీటర్లు, శ్రీరంగరాజుపురం 12.8 మిల్లీమీటర్లు, కార్వేటి నగరం 0.0మిల్లీమీటర్లు, పాలసముద్రం 6.2 మిల్లీమీటర్లుగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్ట్. శ్రీకాళహస్తి 12వ ఆదనపు జిల్లా జడ్జ్ ఆదేశాలు మేరకు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు ఎంపీడీవో కార్యాలయంలో మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, మహిళా న్యాయవాది ప్రజ్ఞశ్రీ, న్యాయవాదులు రాజేష్, శ్రీరామ్, ఏపిఎం కోమలదేవి, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు. న్యాయవాదులు చేతులు మీదుగా మహిళలకు పెన్ను, పుస్తకం, బ్యాగు లాంటి కిట్లు అందించారు. మహిళలకు కుట్లు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే స్త్రీలపై వివక్ష అఘాయిత్యాలను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలకు భావవ్యక్తీకరణ స్వేచ్ఛనిచ్చి అండగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు దిశ యాప్ కలిగి ఉండాలని తెలిపారు. మహిళలపై భౌతిక, మానసిక హింసకు సమాజంలో ఉన్న మూఢనమ్మకాలే కారణమన్నారు. లింగ వివక్షతపై సమాజంలో సముల మార్పు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. అలాగే చిన్నప్పటి నుంచే ఇంట్లోనే మగ ఆడపిల్లలపై వ్యత్యాసం చూపడం మానుకోవాలని తెలిపారు. అలాగే మహిళలకు సమానమైన పని-సమానమైన వేతనం ఇవ్వాలని తెలిపారు. చిన్నపిల్లలు, మహిళల అక్రమ రవాణా ఎక్కువగా ఉండటం వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## భక్తి భావం పెంపుకు నగర సంకీర్తన




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర ప్రజలతో పాటు భక్తులలో మరింత భక్తి భావాన్ని పెంచాలని సంకల్పంతో గోవింద నామ సంకీర్తనలను ఆలపించారు. పెరిటాసి మాంసం పురస్కరించుకొని మూడవ శనివారం భజన మండలి కళాకారులు నగరంలో గోవింద నామ సంకీర్తనలను చేపట్టారు. ఇందులో భాగంగా తిరుమల శ్రీవారికి ఎంతో ఇష్టమైన పటాసి మాసం శనివారం పురస్కరించుకొని ఉదయం సుమారు 170 భజన మండలి కళాకారులు భక్తులు తిరుణామాలు ధరించి సాంప్రదాయ వస్త్రాలతో మంగళవాయిద్యాలు తప్పెట తాళాలతో నగరంలో గోవింద నామసంకీర్తనలు ఆలపించారు. కళాకారులు గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ పెరిటాసి మాసం శ్రీనివాసునికి ఎంతో ప్రీతికరమైనదని గుర్తు చేశారు. అందుకే ఆయనను స్మరిస్తూ నేడు భారీ సంఖ్యలో కళాకారులు తరలివచ్చి నగర సంకీర్తనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ నగర సంకీర్తనలో వాసుదేవరెడ్డి, కొండే చెంగారెడ్డి, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, విరూపాక్షి కుమార్, వాసు, భాస్కరాచారి, మురళి రెడ్డి, బాబు, విగ్రహాల కళ్యాణి, జయమ్మ, భారతి, రాధిక, పద్మావతి, ఝాన్సీ, యశస్విని, వంశీ, మిట్ట, లోకేష్, కస్పా పద్మనాభం టిటిడి వాసు పాల్గొన్నారు.

## ఐఓసీఎల్ డ్రైవర్ల సమస్యను పరిష్కరించిన డీజీఎం-2

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డ్రైవర్లు శనివారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. డీజీఎం సర్దార్ సింగ్ డ్రైవర్లను చిత్రహింసకు గురి చేస్తున్నారని డ్రైవర్లు ఆరభించారు. అయితే శనివారం పూర్తిగా లారీలు నిలిపివేయడంతో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చిన్నచిన్న సమస్యలతో డిజిఎం వన్ సర్దార్ సింగ్ డ్రైవర్లను కించపరుస్తూ అవమానిస్తూ ఉండడంతో రాష్ట్ర ట్యాంకర్ అసోసియేషన్ యూనియన్ లీడర్ అన్సర్ భాష ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. డిజిఎం వన్ సర్దార్ సింగ్ సెలవు పెట్టడంతో డీజీఎం-2 అరుణ్ కుమార్ కలుగజేసుకుని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. డ్రైవర్లు తమరు సాగించాలని మీ సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని అరుణ్ కుమార్ హామీ ఇచ్చారు. దీంతో డ్రైవర్లు ధర్నా ఉపసర్మించుకొని తమ విధులను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆన్సర్ భాష మాట్లాడుతూ 20వ తేదీ కొత్త ఇంచార్జ్ వస్తున్నారని హామి ఇచ్చారు. వారు కూడా ఇలాగే ప్రవర్తిస్తే మళ్ళీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.



## పొట్టకూటి కోసం ఉపాధి కూలీకి వెళ్లి గుండెపోటుతో మృతి



**వాకాడు, మేజర్‌న్యూస్:** పొట్ట కూటి కోసం గ్రామీణ ఉపాధి హామీ పనికి వెళ్లిన ఓ కూలీ గుండెపోటుతో మృతి చెందిన ఉదంతమిది. సహసర ఉపాధి కూలీలు మధ్యనే ప్రాణం కోల్పోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వాకాడు మండలం మూల పడవ పంచాయతీ పరిధిలోని పాముల తేరి గ్రామ సమీపంలో శనివారం రోజు లాగే మెట్ట చెరువు కాలువలో కూలిలు మధ్య పామల తేరి గ్రామానికి చెందిన తీపలపూడి వెంకటయ్య(52) పనిచేస్తుండగా చాతి నుప్పంటూ కింద కూర్చొన్నాడు. సహచరకూలీలు వెంకటయ్య పరిస్థితి గమనించిన వెంటనే పలువురు కూలీలు ఎత్తుకొని ఇంటికి తీసుకుని వెళుతుండగా మార్గమధ్యలోనే కన్నుమూశాడు. పరిస్థితిని గమనించిన కూలీలు లోబోదిబోమంటూ ఇంటికి తీసుకెళ్లారు. మృతి చెందిన వెంకయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. దీంతో పాములుతేరి గ్రామంలో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న ఉపాధి హామీ ఏపిఓ విజయ వెంటనే పాములతేరి గ్రామంలోని ఉపాధి కూలి వెంకటయ్య కుటుంబ సభ్యులతో పరామర్శించి సహసర కూలీలతో మాట్లాడి సమాచారం ఉన్నతాధికారుల దృష్టికి అందిస్తానన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన వైకాపా నేత ఎద్దు పెంచలయ్య

**ఓజిలి, మేజర్‌న్యూస్:**

తహసీల్దార్ పద్మావతిని వైకాపా సీనియర్ నాయకులు ఎద్దు పెంచలయ్య తదితరులు శనివారం ఓజిలి తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కోరారు.గ్రామపంచాయతీలోని పలు భూ సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ పై ముగిసిన శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగంలో ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు ఏపీ స్కిల్ డెవలప్మెంట్, నాన్ది ఫౌండేషన్ సంయుక్తంగా స్కిల్ డెవలప్మెంట్ పై వారం రోజులు పాటు నిర్వహించిన ట్రైనింగ్ ప్రోగ్రామ్ శనివారం ముగిసింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం విద్యార్థినుల కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం కోసమే నిర్వహించారు. ఈ కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఇంటర్వ్యూ టెక్నిక్స్, గ్రూప్ డిస్కషన్స్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై ప్రాక్టికల్‌గా విద్యార్థినిలతో చేయించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ బి విజయలక్ష్మి విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.



## నవరాత్రులలో శ్రీ గాయత్రి దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సురావారిపల్లి సమీపంలో వెలసియున్న సురభి గో సంరక్షణ శాలలో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం దుర్గాదేవి శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్ స్వామీజీ అమ్మవారికి సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆయన మాట్లాడుతూ సకల వేద స్వరూపం గాయత్రీ దేవి, అన్ని మంత్రాలకు మూలశక్తి ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ, వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో, శంఖం, చక్రం, గద, అంకుశం, ధరించి దుర్గాదేవి అమ్మవారు దర్శనమిస్తుందన్నారు.గో సం రక్షణ శాల చుట్టూ మేళ తాళాలు మం గళ వాయిద్యాల నడుమ అమ్మవారిని గోశాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్, కార్యనిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి చిత్రపటం అందజేసిన టీడీపీ నాయకులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** నారా చంద్రబాబునాయుడు తిరుమల శ్రీవారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ముఖ్యమంత్రిని కలిసి వారికి వెంకటేశ్వర స్వామి ఫోటో, తిరుమలకు సంబంధించిన సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ , తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, తిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుద్దల రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి కె శివ, సంయుక్త కార్యదర్శి ఏ దేవరాజ్, వైస్ ప్రెసిడెంట్లు ఏపీ ఆనంద్ బాబు, కృష్ణయ్య శేఖర్ కొండా రవి తెలుగు యువత నాయకులు పవన్ కుమార్ పి చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సీఎం, కేంద్రమంత్రికి సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరై పట్టు వస్తులను సమర్పించి తిరిగి పయనమైన సీఎంను శనివారం విమానాశ్రయంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అలాగే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరై శ్రీవారిని దర్శించుకుని రేణిగుంట విమానాశ్రయంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ను సత్కరించి వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే వరప్రసాద్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, ఎన్.ప్రసాద్, అదికారులు ఉన్నారు.









## లక్ష్య సాధనకు కృషి చేయండి

### - చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించడం కోసం నిర్విరామంగా కృషి చేయాలని చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక ఇరువారం గల బాల త్రిపుర సుందరి కళ్యాణ మండపం నందు ఆర్.కె డిగ్రీ కళాశాలలో ఏడవ సంవత్సరం ఫ్రెషర్స్ డే కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ బద్రి నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మంచి పౌరులుగా సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. సమాజం పట్ల అవగాహన మంచి అలవాట్లు సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ బద్రి నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించేలా కష్టపడి చదవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ అంతర్గత శత్రువు అయిన ఈర్ష ద్వేషాలను విడనాడి విద్యపై ధ్యాస ఉంచి ఉన్నత స్థాయికి ఎదిగే ప్రయత్నాలు చేయాలని సూచించారు. తదనంతరం సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి మాట్లాడుతూ ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకు కావాల్సిన నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ఫ్రెషర్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు బహుమతులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సౌభాగ్య లక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన చౌడేశ్వరి దేవి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు మండలం చదళ్ల గ్రామంలో దసరా ఉత్సవాలలో రెండో రోజైన శనివారం శ్రీ చౌడేశ్వరి దేవి మహాలక్ష్మి అలంకారంతోజై జ్వాలాయమాన అభయహస్తంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. తేజోమయి శాంతి స్వరూపిణి అయిన శ్రీ మహాలక్ష్మీదేవి దర్శనంతో ప్రజలు పులకితులయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ఉదయం నుంచి సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి గణపతి పూజ, సోమ కుంభారాధన, వేదిక అర్చన, నిత్యాగ్ని సమర్పణ,గణపతి హెూమము, నవగ్రహ హెూమము, శ్రీదేవి మూలమంత్ర హెూమము, శ్రీ సూక్త హెూమము, దుర్గాసూక్త హెూమము, పూర్తిచేసి అమ్మవారిని అద్భుతంగా అలంకరించారు. ఎన్వీఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ వేణుగోపాల్ రెడ్డి దంపతులు పూజలలో పాల్గొని పూజలను నిర్వహించి తరించారు. అమ్మవారిని వేలాదిగా దర్శించుకున్న భక్తులు సాక్షాత్తు లక్ష్మీదేవి దర్శనమిచ్చిందా అన్నంత సంబరంతో.. సౌభాగ్య లక్ష్మీ రావమ్మా మాయమ్మ సౌభాగ్య లక్ష్మీ రావమ్మా అంటూ పాటలు పాడి తన్మయమ య్యారు. అమ్మవారిని దర్శిం చుకునేందుకు పుంగనూరు, మదనపల్లె ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా టీవీ షోలలో విశేషంగా రాణించిన ప్రముఖ మెజీషియన్ రామ్అఖిల్ హైదరాబాద్ వారిచేమ్యాజిక్ షో మరియు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి ఈ కార్యక్రమంలో శివ కుమార్ రెడ్డి, ఎన్వీఆర్ ట్రస్ట్ సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తి సీతాలాంబ సేవలో

### మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం దేవీ నవ రాత్రలు పురస్కరించుకొని శ్రీకాళహస్తి శ్రీ శ్రీ శ్రీ సీతాలాంబ అమ్మవారి అన్న సమర్పణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా సీతాలాంబ తల్లి దర్శనం చేసుకున్న అనంతరం కమిటీ చైర్మన్ వైసిపి నాయకుడు పాలమంగళం రవి నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, గరికపాటి చంద్ర,కంట ఉదయ్ కుమార్,పులి రామ చంద్ర, మున్నా రాయల్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్,పసల సురేష్, కుమార్, అప్పిని సుధాకర్, పెరుమాళ్, పాలమంగళం ప్రకాష్,నాగమని,బాబు, వెంకటేశ్వర్లు నాయుడు, నారాయణా,డాక్టర్ శంకర్. సాయి,అట్ల రమేష్, జయకృష్ణ, కార్తీక్, మొహమ్మద్, లోకేష్, దినేష్, సురేష్, యాకూబ్, నజీర్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఎక్సైజ్ సీఐగా శిరీష దేవి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ఎక్సైజ్ సీఐగా శిరీష దేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈమె నంద్యాల జిల్లా నుంచి బదిలీపై కార్వేటి నగరం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా తయారు చేసిన అమ్మిన వారికి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఎనిమిది మద్యం శాఖలు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఆమె ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ శాఖ ఏఈగా రామ్మూర్తి

**కార్వేటినగరం, (మేజర్ న్యూస్):** కార్వేటినగరం విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా రామ్మూర్తి బాధ్యతలు చేపట్టారు. ఇతను రాయల్ చెరువు లో పనిచేస్తూ బదిలీపై కార్వేటినగరం ఏ ఈ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఏ ఈ రియాజ్ చిన్న గొట్టికల్లు బదిలీపై వెళ్లారు. రామ్మూర్తి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



# తిరుమలలో కేంద్రీకృత వకుళమాత వంటశాలను ప్రారంభించిన సీఎం

## 1.2 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుక వైపున ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన అధునాతనమైన వంటశాల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. సుమారు రూ.13.45కోట్ల వ్యయంతో రూపొందించిన వంటశాల 37,245 చ.అ.ల విస్తీర్ణంలో ఆధునిక సౌకర్యాలతో వంట, ఆహార ధాన్యాలు, కూరగాయలు మరియు పాలు - గ్రౌండ్ ఫ్లోర్‌లో, మొదటి అంతస్తులో ఆహార తయారీ, ఆవిరి ఆధారిత వంట ఎల్పిజి ద్వారా నడిచే బాయిలర్లు, ఒక ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. వారాంతపు సెలవులు, యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు, ఈ కొత్త కేంద్రీకృత వంటశాలలో 1.20 లక్షల మంది యాత్రికులకు, అన్నప్రసాదాలు అనగా పులిహోర, సాంబర్ రైస్, పొగల్, ఉప్మా సిద్ధం చేసి సిఆర్ఓ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించడానికి ప్రణాళిక రూపొందించబడింది. ఈ అన్నప్రసాదాలను సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్, పిఎసి- రామ్ బాగీచా విశ్రాంతి భవనం వద్ద వున్న బస్ స్టాండ్, ఔటర్ క్యూ లైన్ల వెంట ఫుడ్ కౌంటర్లలో పంపిణీ చేస్తారు. దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీర బ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, డెప్యూటీ ఈవో అన్నప్రసాదం రాజేంద్ర, ప్రత్యేక క్యాటరింగ్ అధికారి జీఎల్ఎన్‌శాస్త్రి పాల్గొన్నారు.



# శ్రీవారి చిన్నశేష వాహన సేవల్లో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన శనివారం ఉదయం చిన్నశేష వాహన సేవలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలకు చెందిన విద్యార్థులచే కూచిపూడి నృత్యం, కోస్తా ప్రాంతానికి చెందిన ధరణీ కశ్యప్ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, ఒడిస్సాకు చెందిన వాసుకీరావ్ బృందం ప్రదర్శించిన ఒడిస్సీ నృత్యం, రాజస్థాన్ రాష్టానికి చెందిన రామ్ బృందం ప్రదర్శించిన జాగో కళారూపం భక్తులను ఆకట్టుకున్నాయి. కర్నాటకకు చెందిన సుజేంద్రబాబు బృందం ప్రదర్శించిన భరత నాట్యం, బెంగళూరుకు చెందిన అనన్య ప్రదర్శించిన మహావిష్ణు అవతారం రూపకం, మహారాష్ట్రకు చెందిన రాజేశ్వరి బృందం ప్రదర్శించిన సిమి రూపకం, బెంగళూరుకు చెందిన రక్షాకార్తిక్ బృందం ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం, అనంతపురానికి చెందిన గీతా బృందం ప్రదర్శించిన దాస సంకీర్తన రూపకం, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రానికి చెందిన అజయ్ బృందం ప్రదర్శించిన గూమర్ సంప్రదాయ కళా నృత్యం అద్భుతంగా ప్రదర్శించారు. కర్నాటకకు చెందిన పృద్వీ బృందం సుగ్గికునిత నృత్యం, రైల్వే కోడూరు, అనకాపల్లి, తిరుపతి మరియు తిరుమలకు చెందిన కోలాట నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్న శేష వాహన సేవలో ఆంధ్ర రాష్ట్రంతో పాటు కర్నాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘఢ్, రాజస్థాన్, ఒరిస్సా, మహారాష్ట్ర, మణిపూర్, పంజాబ్, రాష్ట్రాల నుండి 18 కళా బృందాలు, మొత్తం 472మంది కళాకారులు తమ తమ కళాకృతులతో స్వామి వారిని ఆట, పాటలతో సేవించుచున్నారు.









# హంసవాహనంపై సరస్వతి అలంకరణలో మలయప్ప చిత్రమాలిక













# శ్రీవారి కైంకర్యంలో తరించిన సుగంధద్రవ్యాలు, ఎండుఫలాలు

## స్నపనంలో ఆకర్షణీయంగా శ్రీవల్లి పుత్తూరు చిలకలతో చేసిన మాలలు, కిరీటాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి స్నపన తిరుమంజనంలో శ్రీమలయప్పస్వామివారిని స్పృశించే అవకాశం శ్రీవల్లి పుత్తూరు నుండి మొదటిసారిగా తెచ్చిన చిలకలతో చేసిన మాలలు, కిరీటాలకు దక్కింది. శనివారం ఆలయంలోని రంగనాయకుల మండపంలో మధ్యాహ్నం ఒంటి గంట నుండి మూడు గంటల వరకు వేద మంత్రోచ్చారణ మధ్య స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై ఆశీనులను చేసి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. రంగురంగుల ఆర్కిడ్ పుష్పాలలతో వేదికను సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధం తో స్నపనం నిర్వహించారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్లు పఠించారు. ఈ వేడుకలో ఏలకులు, వట్టి వేరు, బాదం, వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, చందనం, నల్ల ద్రాక్ష, రోజ్ పెటల్స్. తులసి దండలు స్వామి అమ్మవార్లకు అలంకరించారు. టీటీడీ గార్డెన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు చేశారు. ఒక్క టన్ను సంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్, పండ్లు, లతలతో వేదికను శోభాయమానంగా అలంకరించడమే కాకుండా స్వామివారికి రూపొందించిన పూలమాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెన్నైకి చెందిన దాత ఈ మాలలను విరాళంగా అందించారు. టీటీడీ ఈఓ జె.శ్యామల రావు దంపతులు, అధికారులు పాల్గొన్నారు.








## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**

1. డక్కలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**

1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**

1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్ర విమానా శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే స్వగ్రామం ఊరందూరు గ్రామానికి విచ్చేయడం జరిగింది. సందర్భంగా కేంద్రమంత్రి కి విందు ఏర్పాటు చేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీగాయత్రిదేవి ఆలంకరణలో గంగమ్మ దర్శనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో అమ్మ వారు శ్రీగాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అనంతరం దేవి హెూమం సహస్రనామార్చన, అర్చన చేపట్టారు. కాగా సాయంత్రం అమ్మవారిని శ్రీగాయత్రిదేవి అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించారు. కాగా సాయంత్రం ఆలయంలో అమ్మవారికి ఊంజల్ సేవ వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ.జయకుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## గాయత్రి రూపంలో అమ్మవారు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చిందేపల్లి శ్రీ పార్వతీదేవి సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మూడవరోజు ద్రాక్షాయని. పార్వతి దేవి గాయత్రి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహి స్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.



## బంగారు వర్ణంతం కలిగిన ముక్కుపుడల వితరణ

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉన్న మహాలక్ష్మి కార్వేటినగరం వాస్తవులుల పులిచెర్ల బాలచంద్ర పులిచెర్ల చిరంజీవి రెడ్డి అమ్మవారికి బంగారు వర్ణం కలిగిన ముక్కుపుడక వితరణగా అందజేసినట్లుఇవ్వడం ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్ర ఘంటాదేవి అలంకరణలో జ్ఞాన ప్రసన్నాంబ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మూడవ రోజు భాగంగా బొమ్మల కొలువులో శ్రీ చంద్ర ఘంటా దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.



## సీఎం నిధికి రూ 3 లక్షలు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** సీఎం సహాయ నిధికి 3 లక్షలు రూపాయలు కస్తూర్బా గాంధి కేంద్ర ట్రస్టు చైర్మెన్, డా? పి.సి.రాయులు విరాళంగా ఇచ్చారు. శుక్రవారం రాత్రి బ్రహ్మోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును డాక్టర్ పి సి రాయలు మర్యాదపూర్వకంగా కలిసి విరాళం చెక్కులను అందజేసి వరద బాధితుల సహాయం మూడు లక్షల రూపాయలు, అన్నా క్యాంటీన్లకు రెండు లక్షల పదహారువేలు విరాళంగా ఇచ్చి వినియోగించాలని ఆయన కోరారు. పిసి రాయలు మాట్లాడుతూ కస్తూర్బా గాంధి కేంద్ర ట్రస్టు గత రెండు దశాబ్దాలుగా పేదలకు, నిరుపేదలకు తమ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్నామన్నారు. తాము చేసిన సేవలు గుర్తింపుగా ట్రస్టుకు అవార్డులు దక్క యని, నిరంతరం నిరుపేదల కోసం సహాయ సహకారాలు అందించేందుకు మహాత్మా గాంధీ గ్లోబల్‌సెంటర్‌ను ప్రారంభించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ పి సి రాయులను అభినందించారు.



## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం తెలిపారు. శనివారం స్థానిక చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సహకారంతో కోర్ ఎన్జీవో ప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్‌ఐవి పై పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందు వలస ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబందాలు పెట్టు కోరాదని, ఒక్క సారి సిరంజిలను మరల వాడరాదన్నారు. రక్తమార్పిడి వలన ఈ విష యాల పై ప్రజలలో సైతం అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనలో భాగస్వామ్యులు



కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోర్ సంస్థ ఓ ఆర్ లక్ష్మి పీఈ లు ప్రసాద్, బాలాజీ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమావేశం

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పులివెంద్ర గ్రామంలో శనివారం భవన నిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సూళ్లూరుపేట మండల భవన నిర్మాణ కార్మిక సంఘ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కె సాంబశివయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భ.ని.కా పరిస్థితి నీ ఎడమ చేయి తీయ్యి నా పుడచెయ్యి పెడతానని నన్నట్టుగా ఉందన్నారు. ఇసుక అందుబాటు లేక పనులు జరగడము లేదన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఆపేసినటువంటి సంక్షేమ బోర్డును పునరుద్ధరించి అందులో ఉన్న ప్రయోజనాలను అమల పరచాలన్నారు. అనంతరం నూతనంగా భ.ని.కా అధ్యక్షులుగా వై భాస్కర్, ఉపాధ్యక్షులుగా డి. వెంకటరత్నం, కార్యదర్శిగా మునిక్రిష్ణ, ఉప కార్యదర్శిగా టి చిన్నయ్య కోశాధికారిగా మస్తాన్ని కమిటి గా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా భ.ని.కా కమిటి సభ్యులు వేణు తదితర సభ్యులు హాజరయ్యారు



## నేటి పరిస్థితులు -మన బాధ్యతలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

తిరుపతి జిల్లా జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పట్టణం మస్జిదే ముహమ్మదీయలో నేటి పరిస్థితులు మన బాధ్యతలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముహమ్మద్ రఫీఖ్ ప్రసంగిస్తూ నేడు సమాజంలో ఎటు చూసినా అవినీతి, అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లి పోతున్నాయి.దీనిని నివారించేందుకు మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఆపన్నహస్తం అందించాలని కోరారు.

ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న పాశవిక చేష్టలకు కారణం మద్యపానం, మాదకద్రవ్యాలతో పాటు సినిమా, సోషల్ మీడియా కూడా కారణాలేనని ఆవేదన వ్యక్తంచేశారు.కనుక మనమంతా సమాజ శ్రేయోభిలాషులుగా పని చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యండి.కరీముద్దీన్, యాసిర్ అహ్మద్, నవీద్ అహ్మద్,షేక్. ముహమ్మద్, షేక్.అమీర్ బాష, దావూద్ సాబ్, ముజమ్మిల్ అహ్మద్, షబ్బీర్,నాశిర్, రఫీ,కాలేషా, ఇంతియాజ్, అక్బర్,వాహిద్, జాకీర్,పండు, జిల్లా పాల్గొన్నారు.

## టీటీడీ ఆధ్వర్యంలో డైరీ ఏర్పాటు చేయాలి

### సీఎంకి లేఖ రాసిన బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో డైరీ ఏర్పాటు చేయాలని బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. తిరుమల పుణ్యక్షేత్రంలో ఇటీవల జరిగిన పరిణామాలు, లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వివాదంపై ఒక చక్కని పరిష్కారం సూచిస్తూ బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి లేఖ రాశారు. తిరుమలలో సొంత డెయిరీ ఏర్పాటు ప్రణాళిక, తను అందించనున్న భారీ సాయంతో సహా తిరుమల పాలకమండలి నియామకంపైనా కీలక సూచనలు చేస్తూ లేఖ రాశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత, పరిరక్షణ, సొంత డెయిరీ ఏర్పాటు గురించి.. తిరుమలపుణ్యక్షేత్రం పవిత్రత, చరిత్ర, మహత్యం గూర్చి నేను మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. మీరు, నేను ఆ ఏడు కొండలు కొలువై ఉన్న జిల్లాలో ఆ స్వామివారి పాదాల చెంతన.. ఆ కొండల నీడన పుట్టి, పెరిగిన వాళ్ళమే..! స్వామి వారి ధూప, దీప, నైవేద్యం పవిత్రత.., లడ్డూ ప్రసాదం తయారీ గురించి ఇటీవల వస్తున్నవార్తలు, లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న విషయం మీరే స్వయంగా వెల్లడించారు.. ఈ విషయం నన్ను, నాతో సహా కోట్లాది భక్తులను బాధించాయి.. మనసుని కలచివేశాయి.. ఈ విషయం తెలిసిన వెంటనే స్వామి చెంతకు వెళ్లాలని, స్వామి పవిత్రతను రక్షించుకోవాలని.. ఏడు కొండల పవిత్ర తను కాపాడాలని నేను స్వయంగా నా ఇంటి నుండి పాదయాత్ర చేసాను. నాతో సహా వందలాది మంది భక్తులు నేను చేపట్టిన “తిరుమల పరిరక్షణ పాదయాత్ర”లో భాగస్వాములయ్యారు.. తిరుమల పరిరక్షణ, పవిత్రతపై కొన్ని అత్యంత కీలకమైన సూచనలు, నా వంతుగా సాయం, సలహాలు మీ దృష్టికి తీసుకువస్తున్నానురోజుకి సగటున సుమారుగా లక్ష మంది భక్తులు దర్శించుకుని.. సుమారుగా రూ. 5 కోట్లు ఆదాయం వచ్చే తిరుమల క్షేత్రంలో సొంతంగా డెయిరీ ఎందుకు ఏర్పాటు చేయలేము..? ఓ సారి ఆలోచించండి! స్వామి చెంతనే ఆవులను పెంచి, పోషించి, పాలు ఉత్పత్తి ద్వారా నెయ్యి తయారు చేసి ఆ స్వామివారి పూజ, దీప, నైవేద్యాలు, లడ్డూ ప్రసాదాల తయారీలో వాడితే అంతకంటే మహద్భాగ్యం మరొ కటి ఉండదు. బయట కొను గోలు చేసే కంటే సొంతంగా తయారు చేసుకోవడం అత్యుత్త మ మార్గం.. మీ ప్రభుత్వం దీనికి సిద్ధమైతే నేనే



స్వయంగా నా తరపున వేయి గోవులను ఇస్తాను. అలాగే మరో లక్ష గోవులను ఉచితంగా సమ కూర్చే బాధ్యత తీసు కుంటాను. ఈలక్ష గోవులతో రోజుకి కనీసం 10 లక్షల లీటర్ల ఆవు పాలు ఉత్పత్తి చేయ వచ్చు.. ఈ పాలతో రోజుకి 50 వేల కిలోల వెన్న తయారవు తుంది. ద్వాని ద్వారా 30 వేల కిలోల నెయ్యి సొంతంగా తయారు చేయవచ్చు..ఇలా తిరుమలలో ఉత్పత్తి చేసిన నెయ్యితో స్వామి అవసరాలకు సగం వాడగా, మిగిలిన మొత్తం రాష్ట్రంలోని అన్ని ప్రసిద్ధ దేవాలయాలకు పంపించవచ్చు.. తద్వారా తిరుమల సహా రాష్ట్రంలోని ఏ ఒక్క ఆలయంలో కూడా కల్తీ నెయ్యి అనే సమస్య ఉండదు. ఈ లక్ష గోవులను సంరక్షించి, గోశాల నిర్వ హణకు పది వేల మంది గోపాలులను నియమించే వీలుంటుంది.. ఈ అందర్నీ యాదవ సామజికవర్గం నుండి తీసుకోవడం ద్వారా వారికి ఉపాధి, కులవృత్తికి అవకాశం, స్వామి వారి సేవకు అవకాశం కల్పించినట్టు అవుతుంది. డెయిరీని ఉన్నతంగా, ఉత్తమంగా నిర్వహించే అనుభవం, అర్హత, సమర్ధత యాదవ సామాజికవర్గాల వారికి ఉంటుంది.. ఈ సొంత డెయిరీ ఉత్పత్తి చేసే పాలు, ఉప ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా గోపాలులకు జీతభత్యాలు సమకూర్చే అవకాశం ఉంటుంది.

**ధార్మికత కాపాడండి...** తిరుమల ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒక ఆధ్యాత్మిక కేంద్రం, ధార్మిక సంస్థ.. ఇది రాజకీయ పునరావాస కేంద్రమో, వ్యాపార ఆస్థానమో, కార్పొరేట్ లాబీయింగుల ఆవాసమో కాదు, కారాదు! ఈ క్షేత్రం పరిసరాలు, పరివాహకం, ప్రాంగణం మొత్తం ఆద్యంతం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మికత, ధార్మికతతో నిండి పోవాలి. అప్పుడే తిరుమల పవిత్రత, పరిరక్షణ సాధ్యమవుతుంది. అందుకే మీరు ఏర్పాటు చేయబోయే తిరుమల దేవస్థానం పాలక మండలిలో చైర్మన్ సహా సభ్యులు అందరూ ఆధ్యాత్మిక గురువులు, ధార్మిక ప్రతినిధులుగా ఉండేలా చూడగలరని మనవి. ఆద్యంతం భక్తి, శ్రద్ధలతో స్వామిని కొలిచే నిజమైన భక్తులకు మాత్రమే స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నాన నీఆయన లేఖలో పేర్కొన్నారని తెలిపారు

## భక్తులకు అన్నదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలికట్ల బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీవారి భక్తులకు శ్రీవారి మెట్లు మార్గంలో శ్రీగోవింద సేవ మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ గ్రూపు చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి దంపతులు హాజరై భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. అంతకుముందు దివాకర్ రెడ్డి దంపతులు శ్రీవారి మెట్లు మార్గంలో కొలువైన శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీగోవింద సేన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ పవన్



**శ్రీరంగరాజపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న తయ్యూరు గ్రామంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్ ను పుల్లూరు సర్పంచ్, జనసేన నేత పవన్ ప్రారంభం చేసి, మొదటి మ్యాచ్ ను బ్యాట్ తో ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ జట్లు కెప్టెన్ ల ను కలిసి అభినందనలు తెలిపారు.

## బజాజ్ కొత్త ఫ్రీడమ్-125 స్కూటర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఎంజిబి బజాజ్ షోరూంలో శనివారం సాయంత్రం బజాజ్ వారి అత్యాధుని టెక్నాలజీతో రూపొందించిన ఫ్రీడమ్-125, సీసీడ్రం స్కూల్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ కెఎల్.సందీప్, ఏజీపీ సిఎన్జి కంపెనీ రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్, టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ.మునిరెడ్డి చేతులు మీదుగా ఈ బజాజ్ కొత్త స్కూటర్స్ ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంజీబీ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పెట్రోల్ మోటార్ సైకిల్తో పోలిస్తే బజాజ్ ఫ్రీడమ్ సీఎన్జీ మోటార్ సైకిల్ 50 శాతం ఖరును ఆదాచేయవచ్చని తెలిపారు. మోనో లింక్ సస్పెన్షన్, పొడవైన మెత్తని సీటు, ఎస్ఈడీ హెడ్ ల్యాంప్ డిజిటల్ వంటి ఫ్యూచర్స్ ఉన్నాయని తెలిపారు. స్పీడో మీటర్, బ్లూటూత్ కనెక్టివిటీ వంటి సౌకర్యాలతో మూడు వేరియంట్స్ లో లభిస్తాయని తెలిపారు. ఫ్రీడమ్-125 ధర ఎక్స్ షోరూం రూ.90,000, సీసీ డిస్క్ ఎల్డీ ఎక్స్ షోరూం ధర రూ.1,10,000లు అని తెలిపారు. ఈ సరికొత్త స్కూటర్స్ ఐదు రంగులలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో 16 సీఎన్జీ పంప్స్ ఉన్నాయని, మరిన్ని త్వరలో రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీ కృష్ణ, రాజగోపాల్రెడ్డి, షోరూం సిబ్బంది పాల్గొన్నారు.




# నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు రూరల్ ప్రజల సౌకర్యార్థం నూతన తహశీల్దార్ కార్యాలయం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 7 తేదీ నుండి పూర్తిస్థాయిలో చిత్తూరు రూరల్ తహసిల్దార్ కార్యాలయం సేవలు అందుబాటు లో ఉంటుందని తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక జడ్పీ కార్యాలయం సమీపంలో గల పాత చిత్తూరు ఆర్‌డిఓ కార్యాలయానికిలో మరమ్మత్తులు చేసిన చిత్తూరు రూరల్ తహశీల్దార్ రూరల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జేసి జి.విద్యాధరితో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిత్తూరు రూరల్ మండలానికి తహశీల్దార్‌ను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించిన మేరకు కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది కేటాయింపు జరిగిందని మరికొన్ని మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి అనంతరం సోమవారం నుండి పూర్తిగా ప్రజలకు అందుబాటు లోకి వస్తుందన్నారు. కార్యాలయం ఏర్పాటుకు చిత్తూరు ఎం ఎల్ ఏ సహకారం అందించారన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలపరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండేలా చిత్తూరురూరల్ తహశీల్దార్ కార్యాలయానికి కేటాయించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా వెంటనే అనుమతించాం ˊన్నారు. చిత్తూరు పట్టణ అభివృద్ధిని ఆకాంక్షించి ఆర్థిక సహాయం అందించదలచిన వారి కోసం చిత్తూరు డెవలప్మెంట్ ఇన్ఫ్రా ఫండ్ పేరుతో బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడం జరిగిందని, ఈ నిధులతో చారిత్రాత్మక విశేషం కలిగిన పాత తాలూకా పోలీసు స్టేషన్, పాత జెడ్పి భవనాలు, పిసిఆర్, కణ్ణన్ కళాశాలలను బాగు చేస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు,పారిశ్రామికవేత్తలు గమనించి ముందుకు రావాలన్నారు. చిత్తూరులోని చారిత్రాత్మక కట్టడాలను కాపాడుకోవడానికి, చిత్తూరు పట్టణ వైశిష్ట్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రజలు తమ సూచనలను తెలియజేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.పుల్లయ్య,చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ చిత్తూరు రూరల్ తహసిల్దార్ లోకేశ్వరి సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నరు.



## ఏడీని కలిసిన సర్వేయర్లు

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:**

సాధారణ బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్‌గా అరుణ్ కుమార్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్బంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మండల సర్వేయర్ బి.పూజిత ఆధ్వర్యంలో ఏడి అరుణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా వారిని శాలువాతో సత్కరించి పూలబొకే అందించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు సూర్య నారాయణ,శ్రీనివాసులు,వసుందర, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శికి తెదేపా నాయకుల నివాళులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జాతీయ సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి టిడిపి సీనియర్ నేత శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి నివాళులర్పించారు. నాయుడుపేట లోని వేదన పర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సిఐటియు కార్యాలయంలో నాయుడుపేట సిపిఎం కార్యదర్శి శివకవి ముకుంద ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సిపిఎంపార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలో నాయుడుపేట టిడిపి సీనియర్ నాయకులు శిరసనం భేటీ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించి దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సీతారాం ఏచూరి కి నివాళు లర్పించడం గర్వించదగ్గ విషయమని.దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు కమ్యూనిస్టులందరికీ ఆదర్శనీయమని ఒక్క కమ్యూనిస్టులే కాదు ఆయన్ని ప్రతి ఒక్క నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పేదల కోసం తమ జీవితాలను పణంగా పెడుతున్న కమ్యూనిస్టులను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కమ్యూనిస్టులు అందరూ ఆయన భావజాలాలతో ముందుకెళుతూ శాంతియుతంగా పేదల కోసం శాంతియుతమైన పోరాటాలు చేస్తూ పేదల గొంతుకను ప్రభుత్వానికి తెలియజేయాలని తద్వారా పేదలను సమాజంలో ఉన్నత స్థితికి తీసుకురావాలనికోరారు. సరియైన ప్రతిపక్షం ఉన్నప్పుడే పాలకవర్గం సరిగా పనిచేస్తుందని అలాగని ప్రతిపక్షం పాలకవర్గం చేసే ప్రతి పనిని తప్పు పట్టకూడదని పాలకవర్గానికి పేదవారి అభివృద్ధికి పనికొచ్చే సూచనలు చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

